నవభూమి
జిల్లా అనుబంధం
1 ఏప్రిల్ ,2025 మంగళవారం|పేజీలు:10
www.epaper.navabhoomi.in

# నేడు భద్రాచలంలో మంత్రి తుమ్మల పర్యటన

- నవమి ఏర్పాట్లపై సమీక్ష



**కొత్తగూడెం మార్చి 31 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేడు భద్రాచలంలో పర్యటించనున్నారు. నవమి ఏర్పాట్లపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సుభాష్ నగర్ కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మాణం చేపడుతున్న కరకట్ట పనులను పర్యవేక్షిస్తారు. 10:30 కు మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో పట్టాభిషేకం నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.

# మత సామరస్యానికి వేదిక కొత్తగూడెం

- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును సమష్టిగా అడ్డుకుందాం
- మోడీ నిర్ణయాలతో ముస్లిం హక్కులకు ప్రమాదం
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**కొత్తగూడెం మార్చి 31 నవభూమి ప్రతినిధి:** అనాది నుంచి మాతారసమరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతల కతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని ఎమ్మెల్యే, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహాబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి పాల్గొన్నారు

# గండుగులపల్లిలో మంత్రి తుమ్మల ఇంట ఉగాది సంబురాలు







**కొత్తగూడెం మార్చి 31 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు దమ్మపేట మండలం గండుగులపల్లి లోని తన స్వగృహం లో ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది సంబురాలు జరుపుకున్నారు. ఇంటివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం రామాలయం పండితులు ఆశీర్వాదం అందజేశారు. సందర్భంగా తుమ్మల తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అటవీ ప్రాంతం పూసుకుంట, కటుకూరులో యుగంధర్, ఆయన తనయుడు ప్రయాగ్ సందర్శించారు. ఈ గ్రామాల్లో నివసిస్తున్న కొండరెడ్ల 80 మంది పిల్లలకు తుమ్మల తనయుడు యుగేంధర్, ఆయన కుమారుడు ప్రయాగ్ బ్యాగులు, స్వీట్లు పంపిణి చేశారు



# రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



**భద్రాచలం మార్చి 31 నవభూమి ప్రతినిధి:** రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐటీడీఏ కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుంచి ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు గిరిజన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది గిరిజన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా ఎంపీడీవో అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన గిరిజన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రజల సంస్కృతికి ప్రతీకలు

# దగ్గుల శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**తల్లాడ, నవభూమి, మార్చి 31:** తల్లాడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి తనయుడు. దగ్గుల పుల్లారెడ్డి-సౌమ్య దంపతుల కుమారుడు చిరంజీవి శ్రీకర్ రెడ్డికి అన్న ప్రసన్న వేడుక సోమవారం వారి స్వగృహం నందు ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే విచ్చేసి చిరంజీవిని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, తల్లాడ సొసైటీ చైర్మన్ రెడ్డెం వీర మోహన్ రెడ్డి, డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జివిఆర్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, దగ్గుల వెంకటరెడ్డి, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసరావు, గోన వేలాద్రి, లక్ష్మణ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మండలం ఘనంగా రంజాన్ వేడుకలు



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 31 :** ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ వేడుకలను మండలం లోని ముస్లింలు అందరూ సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ముస్లిం సోదరులు ఆదివారంరాత్రి జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.రంజాన్ సందర్భంగా సోమవారం ఉదయమే కొత్త బట్టలు ధరించి మసీదులకువెళ్లి ఒకరి నొకరు అలింగణం వేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రంజాన్ సందర్భంగా మండల పరిధిలోని 12 మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక సంఘం కమిటీ అధ్యక్షులు షేక్ బాసిత్ అలీ,కార్యదర్శి మహమ్మద్ రఫీ,ట్రెజరర్ షేక్ నాగుల్ మీరా,జిలాని,మసీద్ కమిటీ సభ్యులు టెంట్ మాబు,సలాం,షేక్ మస్తాన్వలి(కత్తులు) మహమ్మద్ గౌసుద్దీన్, ఎస్.కె ఇస్మాయిల్ ,షేక్ ఇమామ్ సాహెబ్, సమీర్, బాజీ, షఫీ,బాబు ఖాన్, బాబా ,రిజ్వాన్ తదితర ముస్లిం యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎంపీ ఈటలను కలిసిన ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి



**కొత్తగూడెం మార్చి 31 నవభూమి ప్రతినిధి:** మల్కాజిగిరి బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ను రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి ఉగాది సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై చర్చించారు

# జమలాపురం ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

■ నేడు ధ్వజారోహణ కార్యక్రమం







**నవభూమి ఎర్రుపాలెం,మార్చి 31 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగా స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర వసంత నవరాత్రి బ్రహ్మోత్సవము లు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా అర్చకులు వేద పండితులు సిబ్బంది స్వామివారి కోనేటి నుండి తీర్థపు బిందె తీసుకొని వచ్చి యాగశాల ప్రవేశం చేసి జ్యోతి ప్రజ్వలన చేసి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. సోమవారం రెండో రోజు సకల దేవతలను, ముక్కోటిదేవతలను బ్రహ్మోత్సవములను తిలకించేందుకు ఆహ్వానిస్తూ,స్వామి వారి వాహనరూపుడైన గరుడస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి "ధ్వజారోహణం" కార్యక్రమం నిర్వహించారు.ఆలయంలో తెల్లవారుజామున సుప్రభాతసేవ,ప్రాత: కాల అర్చనలు,సహస్ర నామార్చనలు మరియు"గోపూజ"స్వామివారి పాదము నకు పంచామృతభిషేకము,వంటి వైదిక క్రియలతోపాటు"బలిహరణ"కార్యక్రమం నిర్వహించారు.ధ్వజారోహణ సమయం లో గరుడ స్వామి వారికి నివేదించిన "గరుడ ముద్ద"ప్రసాదమును సంతానము కోరుకునే దంపతులకు అందించారు. స్వామివారి ఉత్సవములను తిలకించిన భక్తులు ఆనంద పరవశులైనారు.స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.5-30 నిమిషముల నుండి గజవాహనంపై స్వామివారు ఉభయ దేవరులైన అలివేలుమంగ పద్మావతి సమేతుడై గిరిప్రదక్షిణ గావించరు.స్వామి వారి గిరి ప్రదక్షణలో జమలాపురం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం సభ్యులు కోలాట కార్యక్రమంనిర్వహించా రు.సాయంత్రంఏడుగంటలకురుద్రహోమం కార్యక్రమంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్ర మూర్తి,ఆలయ పర్యవేక్షకులు కె విజయ కుమారి,గరుడాలయ నిర్మాణ దాత మూల్పురి శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,ఉప ప్రధాన అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ,వెంకట రమణ,రఘురామకృష్ణ శాస్త్రి, వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ ,అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు,భక్తులుపాల్గొన్నారు.

# పండుగలు ప్రజల సంస్కృతికి ప్రతీకలు

■ ఎమ్మెల్యే కూనంనేని

■ పాల్వంచలో ఘనంగా ప్రారంభమైన ఉగాది ఉత్సవాలు










**పాల్వంచ మార్చి 31 నవభూమి ప్రతినిధి:** ఏ పండులైన ప్రజల జీవన సంస్కృతిని తెలియజేస్తూ దేశ ఆచార వ్యవహారాలను కళ్ళకు కట్టినట్లుగా ఉంటాయని అందులో భాగంగానే మన తెలుగు ప్రజల ఉగాది పండుగ అందరూ ఘనంగా జరుపుకుంటారని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరిగే ఉగాది సంబరాలను ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ఎమ్మెల్యే కోనమనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల సందర్భంగా ప్రజలంతా కలిసికట్టుగా ఉంటూ, కులమతాలకు అతీతంగా సమైక్యతను సాధించడంలో మన దేశంలో పండుగలు ఏర్పాటయినాయని తెలిపారు. పాల్వంచ కళాపరిషత్ సీతారామ కళ్యాణం సందర్భంగా ముందుగా ప్రారంభమయ్యే ఉగాది పండుగ ఉభయ రాష్ట్రంలో తెలుగు ప్రజలు భక్తి భావాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరూర ఘనంగా జరుపుకునే విశ్వాసు నామ ఉగాది సంవత్సరం ప్రారంభం కావటం అందులో పాల్వంచ కళాపరిషత్ వారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పాల్వంచ పట్టణం రానున్న కాలంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాక్టర్ బిక్కసానే సుధాకర్ రావు ఆధ్వర్యంలో సభా కార్యక్రమం నిర్వహించారు. సభకు ముందు డప్పుదళం కళాకారులు కోలాటం నృత్యాలు భరతనాట్య జానపద నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అతిథులుగా డిసిఎంఎస్ డైరెక్టర్ కొత్వల శ్రీనివాసరావు, పాల్వంచ కళాపరిషత్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ నామ బుచ్చయ్య, లింగమూర్తి, కె ఎల్ ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ కె సిద్ధార్థ రెడ్డి, నామ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**దేవేంద్రకు పాల్వంచ ఉగాది పురస్కారం**

ప్రముఖ నంది అవార్డు గ్రహీత నాటక రచయిత విమర్శకులు కె దేవేంద్రకు పాల్వంచ కళాపరిషత్ 2025 ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ఈ పురస్కారం గతంలో జయరాజు, గోరేటి వెంకన్న దేశపతి శ్రీనివాస్, అందేశ్రీ లాంటి మహా మహా తెలంగాణ కవులు గాయకులు అందుకున్నారు. ఈ సందర్భంగా తనకు జరిగిన సన్మానాన్ని ఉద్దేశించి దేవేంద్ర మాట్లాడుతూ తాను 30 సంవత్సరాలకు పైగా ప్రజా జీవితంలో ప్రజా కళా రంగంలో పాల్గొని అనేక నాటకాలు, పాటలు రాసిన దానికి ఫలితంగానే ఈ అవార్డు వచ్చిందన్నారు. ఎంతోమంది పెద్దలు పొందిన పాల్వంచ ఉగాది పురస్కారం తనకు ఈ సంవత్సరం అందజేయటం తో కమిటీ వారు నా మీద మరింత బాధ్యతను పెట్టారని అన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకున్నాయి

# మండలంలో అన్ని రేషన్ షాపులకు చేరిన సన్న బియ్యం



**నవభూమి ,ఎర్రుపాలెం,మార్చి 31:** తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ నెల నుండి రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందించనున్న సన్న బియ్యం మండల పరిధిలోని అన్ని రేషన్ షాపులకు ఇప్పటికే చేరాయని తాసిల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు.మండలంలో మొత్తం 28 రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం లబ్ధిదారులకు అందించనున్నట్టు తాసిల్దార్ తెలిపారు.రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందించనున్నది.

# మసీదులన్నింటికీ రంజాన్ తోఫా అందించిన పూర్ణచంద్రారెడ్డి



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 31 :** మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులుయరమల పూర్ణచంద్ర రెడ్డి తనసొంత ఖర్చులతో మండలంలో ఉన్న 12 మసీదుల ఇమామ్ లకురంజాన్ తోఫా అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగాఎర్రుపాలెం మండల కాంగ్రెస్ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ జానీ భాష ఆధ్వర్యంలో అన్ని మసీదులకు పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, ఫారుక్, ఎర్రుపాలెం టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్,ముస్లిం ఐక్య సంఘం కమిటీ అధ్యక్షులు షేక్ భాషిత్ అలీ,సెక్రటరీ మహమ్మద్ రఫీ,ట్రెజరీ షేక్ నాగుల్ మీరా,జిలాని,మసీదు కమిటీ సభ్యులు టెంటు మాబు, సలాం, సమీర్, ముస్లిం సోదరులు,పెద్దలు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జానీ భాషా ఆధ్వర్యంలో 12 మంది ఇమామ్ లతో పూర్ణచందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దువా చేయించడం జరిగింది

# మహమ్మద్ ప్రవక్త బోధనలు సమాజ హితానికి వెలుగులు

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన దొండపాటి



**జూలురుపాడు,మార్చి 31 (నవభూమి ప్రతినిధి)-** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ నాయకులు దొండపాటి శ్రీనివాస రావు (వాసు) ముస్లిం ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.సోమవారం స్థానిక పాత్రికేయులు షేక్ సిద్దిక్ గృహంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పాల్గొని ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు నేటికీ ఆచరణీమని అన్నారు.సమాజంలో శాంతి సామరస్యానికి ప్రతీకగా నిలిచాయన్నారు.దేవుని పట్ల భక్తి విధేయతలు,మానవుల పట్ల సోదర భావం, పేదల పట్ల దయ కరుణ కలిగి వుండాలని ఆయన బోధించారని వాటి ఆచరణతో మెరుగైన మానవ సమాజం ఏర్పడుతుందని అన్నారు.పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం ప్రజలు కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టి భక్తియుతంగా ప్రార్థనలు చేసిన వారిపై అల్లా దీవెనలు ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని కోరుతూ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నెలవంక దర్శనంతో అంబురానంటిన రంజాన్ సంబురాలు

- ఈద్గాలో సామూహిక ఈద్-ఉల్-ఫితర్ నమాజ్
- అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొన్న ముస్లిం సోదరులు

**జూలూరుపాడు,మార్చి 31 (నవభూమి ప్రతినిధి)-** ముప్పై రోజులు కఠినమైన ఉపవాస దీక్షలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో అను నిత్యం అల్లా నామ స్మరణ చేస్తూ తోటి వారి పట్ల సోదర భావం పెంపొందించుకుంటూ అల్లా కరుణా కటాక్షాలు పొందడానికి చేసిన రోజా,నమాజ్,జాకత్ లను క్రమం తప్పకుండా నెల రోజులు చేసిన తపస్సు ఆదివారం షవ్వాల్ నెలవంక దర్శనంతో ఉపవాస దీక్షలు విరమించిన ముస్లిం ప్రజలు రంజాన్ పండుగ నమాజ్ తో సంతోషాలను పంచుకొని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సోమవారం స్థానిక మండల కేంద్రంలో పాపకొల్లు రోడ్డులో గల ఈద్గా నందు ఈద్-ఉల్-ఫితర్ పండుగ నమాజ్ ను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.స్థానిక జామా మసీదు మౌల్వి సాహెబ్ అహతిషమ్,పాపకొల్లు మౌల్వి సాహెబ్ ఖలీలుల్ రహమాన్ ఖురాన్ లోని సందేశాన్ని ముస్లిం సోదరులకు వినిపించారు.

ముస్లింలు సన్మార్గంలో నడుచుకోవాలని,ఇతరుల పట్ల సోదర భావంతో మెలుగుతూ దైవభీతి కలిగి ఉండాలని సూచించారు.మహమ్మద్ ప్రవక్త బోధనలు పాటిస్తూ ముస్లిం ప్రజలు సమాజ శ్రేయస్సు కొరకు దోహద పడాలన్నారు.మత సామరస్యం పెంపొందిస్తూ, ఇతర మతాలను గౌరవిస్తూ,ఇస్లాం మత అభివృద్ధికి కృషి చెయ్యాలని సూచించారు.నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మౌల్వి సాహెబ్ లను శాలువాలతో సత్కరించారు.జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి ఈద్గా









ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరుగకుండా తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# ఆపరేషన్ కగార్ని వెంటనే నిలుపుదల చేయాలి

- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కొమరం సీతారాములు

**గుండాల మార్చి 31 నవభూమి:** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా ఏప్రిల్ 8వ తారీఖున హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గుండాల మండల కేంద్రంలో గోడ పత్రికలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు మండల కార్యదర్శి అరెం నరేష్ మాట్లాడుతూ చతిస్గడ్ రాష్ట్రంలో ఆదివాసులు పై జరుగుతున్న హింస దౌర్జన్యాలు ఎన్కౌంటర్ పేరుతో జరుగుతున్న హత్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగర్ పేరుతో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రకృతి సంపదను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టేందుకే ఆదివాసులను విస్తాపన గురిచేసి అవసరమైతే బలవంతంగా ఖాళీ చేయించి ఆ వనరులన్నీ బిజెపి అనుకూల కార్పొరేట్ శక్తులకు ఇవ్వడం కోసం కుట్రలు చేస్తుంది బిజెపి పాలనలో మనుషులను చంపి సంబరాలు చేస్తూ డీజేతోడాన్సులు స్వీట్లు పంచుకొని తినటం క్రూరత్వానికి పరాకాష్ట గత మూడు సంవత్సరాల నుండి హిందుత్వ శక్తులు మరింత దూకుడుగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నాయి. ప్రశ్నించే శక్తులను వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ వివిధ రకాల తప్పుడు కేసులు ఇరికించి జైలల్లో పెడుతున్న పరిస్థితి నేడు ఉంది మధ్య భారత దేశంలో ఆదివాసి ప్రాంతాలను సైనికీకరణ చేస్తూ పెద్ద ఎత్తున మిలిటరీ క్యాంపులు నిర్వహిస్తూ హింసను సృష్టిస్తుంది ఏడుగురికి ఒక సైనికుడు చొప్పున ఈరోజు ఉన్నారు నాగాలాండ్ మణిపూర్ కాశ్మీర్ లాగా సైనిక నియంత్రణలోకి ఈ ప్రాంతాన్ని తీసుకుంటున్నారు భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చినటువంటి స్వేచ్ఛ



స్వతంత్రాలను హరించే విధంగా ముఖ్యంగా ఆదివాసుల జీవించే హక్కుని నిరాకరిస్తుంది భారత రాజ్యాంగం ద్వారా వారికి ఇచ్చినటువంటి హక్కులను అమలు చేయకుండా చట్టాలను తుంగలో తొక్కుతున్నారు తక్షణమే ఆపరేషన్ కగారిని నిలుపుదల చేయాలని అడివి ప్రాంతాల నెలకొల్పుతున్న సైనిక బేస్ క్యాంపులు ఎత్తివేయాలని ఆదివాసుల జీవించే హక్కుని కాపాడాలని ఆదివాసీల హత్యలను ఆపాలని ఎన్కౌంటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం దారుణ మారణ ఖండను మానుకోవాలని బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి బహిరంగ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి నక్సలైట్లు మావోయిస్టులు నిర్మూలిస్తామని రాజ్యాంగానికి చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడు కోర్టులు కూడా సుమోటోగా కేసు తీసుకొని నమోదు చేయాల్సిన అవసరం ఉంది కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పాసిస్తు విధానాలకు నిరసనగా ఏప్రిల్ 8న జరిగే మహాధర్న కార్యక్రమానికి జర్నలిస్టులు మేధావులు రచయితలు కవులు కళాకారులు ప్రజాస్వామిక వాదులు తో పాటు అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమం హాజరై ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలనకు ఎండగట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పర్శక రవి, యాసారపు వెంకన్న, మానాల ఉపేందర్, మాదాల అశోక్, కల్తీ ప్రమోద్, అరెం రామారావు, తాటి కృష్ణ, కోరం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# గార్లలో ఘనంగా ఈదుల్ ఫితర్ వేడుకలు

**గార్ల, నవభూమి, మార్చి 31:** ఈదుల్ ఫితర్ వేడుకలను సోమవారం గార్లలో ముస్లిం ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు రంజాన్ ఉపవాస దీక్షలు నిర్వహించిన అనంతరం ఈదుల్ ఫితర్ వేడుకలు నిర్వహించుకోవడం అనాదిగా ఆనవాయితీగా వస్తుంది. నేటి తెల్లవారుజామున గార్ల జమా మసీదు లో ప్రార్థనలు చేసుకొని నూతన వస్త్రాలను ధరించి గార్ల గ్రామం ఉన్న ఈద్గా లో ఈదుల్ ఫితర్ నమాజ్ ను పూర్తి చేసి ఒకరి నొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఆలింగనం చేసుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని జరుపుకొంటున్న ముస్లీం సోదరులకు హిందువులు, క్రైస్తవులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గా లో గార్ల జమా మసీదు కమిటీ సభ్యులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చెయ్యగా ఈదుల్ ఫితర్ విశిష్టత ముస్లిం మత గురువు ఫహీమోద్దీన్ వివరించగా జమా మసీదు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ షఫీయోద్దీన్, షేక్ బుడాన్, ఉపాధ్యక్షుడు మహ్మద్



రహీం, ఎం డి జిలానీ, ఎం డి హైమద్, ఎం డి హకీం, ఎస్ కె యాకుబ్ జానీ, ఎం డి జుల్ఫఖరాలీ, ఎం డి సత్తార్, షేక్ మోలానా, షబ్బీర్, సద్దాం,తదితరులు ఏర్పాట్లు గావించారు.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు



**గుండాల మార్చి 31 నవభూమి:** నెల రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు మండల కేంద్రంతో పాటు కాచనపల్లి లో సోమవారం ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలను నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద, కాచనపల్లిలో మసీదు వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు దివ్య ఖురాన్ లోని సూక్తులను వివరించారు. అనంతరం ఒకరికి ఒకరు అలై బలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**ఏన్కూరు, నవభూమి,మార్చి 31:** మండల వ్యాప్తంగా సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో చిన్నారులు పెద్దలు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం మతాలకు అతీతంగా బంధువులను స్నేహితులను ఇళ్లకు పిలిచి పాయసం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని గార్లఒడ్డు, తిమ్మారావుపేట, రాయమాదారం, రేపల్లెవాడ, బురద రాఘవాపురం, ఏన్కూరు తదితరు గ్రామాలలో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పర్వదిన వేడుకలకు వివిధ పార్టీల నాయకులు హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకై తుమ్మలకు వినతి



**జూలూరుపాడు,మార్చి 31 (నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు చేయాలని కోరుతూ మండల గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ,చేనేత మార్కెటింగ్ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరావు కు వినతి పత్రం సమర్పించారు. ఆదివారం మంత్రి తుమ్మల స్వగ్రామం గండుగుల పల్లి లో ఆయనను కలసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి వర్యులు త్వరలోనే మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమం లో నాయకులు భానోత్ ధర్మ, గుగులోత్ కేశవ్,లకావత్ నాగేశ్వరావు,భానోత్ మధు,భూక్యా శివ,భూక్యా శంకర్,పత్తి ట్రేడర్ బానోత్ నాగేశ్వరావు,హమాలీ మేస్త్రి లు గత్తం బాబురావు, జాన్, ఇల్లంగి సుందర్ రావు, పోతురాజు బోడయ్య, నరసింహారావు, వల్లమల్ల చంద్రయ్య,ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు

# విశ్వావసులో ప్రజల సంక్షేమానికి పాలకుల విశేష కృషి

- జ్యోతిష్య పండితులు సూర్యనారాయణ
- ఇల్లెందులో ఘనంగా ఉగాది వేడుకలు



**ఇల్లెందు టౌన్ మార్చి 31 నవభూమి ప్రతినిధి:** శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రజల సంక్షేమానికి పాలకులు విశేషంగా కృషి చేస్తారని జ్యోతిష్య పండితులు యస్.వి. సూర్యనారాయణ తెలిపారు. ఇల్లెందులో రాజ్ ప్రింటర్స్ లో ఆదివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతిష్య పండితులు సర్వా వెంకట సూర్యనారాయణ పంచాంగకర్తగా వ్యవహరించారు. రాజ్ ప్రింటర్స్ అధినేత సిహెచ్. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సాంప్రదాయ రీతిలో ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జ్యోతిష్య పండితులు యస్.వి. మాట్లాడుతూ నవగ్రహాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన సూర్యచంద్రులు ఈ విశ్వావసు నామ సంవత్సరానికి రాజు, మంత్రిగా వుండటం విశేషమని ఆయన అన్నారు. ఆత్మకారకుడైన రవి రాజుగా, మనఃకారకుడైన చంద్రుడు మంత్రిగా వుండటం వలన ప్రజల్లో ఆత్మశక్తి పెరుగుతుందని, సృజనాత్మకత వృద్ధిచెందుతుందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది ఆదివారం రావడం వలన ఆదివారానికి అధిపతి అయిన రవి ఈ సంవత్సరానికి రాజయ్యాడని, ఆరోగ్యానికి, ఉత్సాహానికి, అదృష్టానికి కారకుడైన రవి రాజుగా వుండటం వలన ప్రత్యక్షదైవమైన శ్రీ సూర్యనారాయణమూర్తిని విశేషంగా ఆరాధించాలని ఆయన సూచించారు. నవగ్రహాలలో సూర్యచంద్రులు మానవాళికి ప్రత్యక్షంగా కనిపించే గ్రహాలని అన్నారు. రవికి రాజాధిపత్యంతోపాటు సేనాధిపత్యం, అర్ఘ్యాధిపత్యం, మేఘాధిపత్యం కూడా వచ్చిందని, ధాన్యాధిపతిగా కుజుడు, సస్యాధిపతిగా గురుడు, రసాధిపతిగా శని, నీరసాధిపతిగా బుధుడు వున్నారని ఆయన తెలియజేసారు. నవనాయకులలో ముగ్గురు శుభులని, ఆరుగురు పాపులని, ఉపనాయకులు 21 మందిలో 10మంది శుభులని, 11 మంది పాపులని ఆయన వివరించారు. ఈ సంవత్సరానికి రాజు రవి అగుటవలన పాలకులకు పరస్పర విరోధముంటుందని, ప్రజలకు చోర, అగ్ని బాధలుంటాయని అన్నారు. చంద్రుడు మంత్రి అగుటవలన కళలకు ప్రాముఖ్యత ఏర్పడుతుందని, సృజనాత్మకత పెరుగుతుందని, పంటలు బాగా పండుతాయని అన్నారు. బ్రాహ్మణులు ధర్మకార్యాలను ఆచరిస్తారని ఆయన తెలిపారు. గోధుమలు, కందులు, బొబ్బర్లు, పెసలు, మిర్చి పంటలు బాగా పండుతాయని, నెయ్యి, వెన్న, పంచదార, నూనె గింజల ధరలు నిలకడగా వుంటాయని, నల్లధాన్యాలైన నువ్వులు, ఉలవలు, మినుములు బాగాఫలిస్తాయని అన్నారు. ఆయుర్వేద మందులకు ప్రాధాన్యత పెరుగుతుందని, జ్యోతిష్యంపట్ల ఆసక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాలు స్వయం సమృద్ధిని సాధిస్తాయని, బ్యాంకులు ఆర్థిక లావాదేవీలను సమర్ధవంతంగా నిర్వహిస్తాయని, జాతీయ సంపద వృద్ధిచెందుతుందని, విద్యా, పరిశోధనా సంస్థలకు పరిశోధనల ద్వారా గుర్తింపు లభిస్తుందని ఆయన తెలియజేసారు. ఉగాది పర్వదిన ప్రాశస్త్యాన్ని, పంచాంగ శ్రవణ ఫలితాన్ని ఆయన వివరించారు. ఈ తెలుగు సంవత్సరంలో రెండు చంద్రగ్రహణాలు (ఒక సంపూర్ణ చంద్రగ్రహణం, ఒక పాక్షిక చంద్రగ్రహణం) సంభవిస్తాయని ఆయన తెలియజేసారు. మేషం నుండి మీనం వరకు గల ద్వాదశ రాశుల ఫలితాలను ఆయన వివరించారు. పంచాంగమనగా ఐదు అంగములు కలిగినదని, కాలమునకు తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం అను అవయవములు కలవని, తిథి సంపదను, వారం ఆయుర్దాయమును, నక్షత్రం పాపహరణమును, యోగం రోగనివారణను, కరణం కార్యసిద్ధిని ఇస్తుందని ఆయన వివరించారు. పంచాంగ శ్రవణం వలన ప్రజలకు శ్రేయస్సు, కార్యసిద్ధి కలుగుతుందని ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో రాజ్ ప్రింటర్స్ అధినేత సిహెచ్. వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉగాది నాడు పంచాంగ శ్రవణం వలన సకల శుభములు కలుగుతాయని అన్నారు. మానవ జీవితంపై గ్రహాల ప్రభావం అర్థం చేసుకొని గ్రహస్థితికి తగినట్లుగా గ్రహములకు శాంతి, దానములు చేయుటవలనను, నిత్య దైవారాధన వలనను ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు. విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరికీ సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వర్యములను, సుఖశాంతులను ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.
పంచాంగ శ్రవణం చేసిన జ్యోతిష్య పండితులు సూర్యనారాయణను రాజ్ ప్రింటర్స్ అధినేత వినోద్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్ ప్రింటర్స్ సిబ్బంది బొల్లం వీరన్న, రాకేష్ కుమార్, ఇందల్ కుమార్, సునిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు





**అన్నపురెడ్డిపల్లి మర్చి 31 నవభూమి:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరి కొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఈద్గాల వద్ద రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. గడిచిన 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో ఈ ఏడాది చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇతర వద్ద పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు

# గురుకుల ఫలితాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా టాపర్ ఉషోదయ విద్యార్థి




**ఏన్కూరు, నవభూమి, మార్చి 30 :** ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల పాఠశాలల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఏనుకూరులోని ఉషోదయ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఆ పాఠశాలలో మొత్తం 63 మంది విద్యార్థులకు గాను 59 మంది అర్హత సాధించినట్లు ఫలితాలు వచ్చాయి. ఆ పాఠశాల నుండి ఎన్ హిమాన్సు అనే విద్యార్థి మంచి ఫలితం సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొదటి ర్యాంకు సాధించగా. అదే పాఠశాల నుండి అశ్విత అనే విద్యార్థిని బాలికల విభాగం నుండి జిల్లాలో మూడు స్థానం సాధించింది. దీంతోపాటు ఇటీవల విడుదలైన నవోదయ పరీక్ష ఫలితాల్లో జస్వంత్ రామ్ అనే విద్యార్థి అర్హత సాధించడం తాజాగా గురుకుల ఫలితాల్లో విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాఠశాల డైరెక్టర్ కడియాల రాధిక, సత్యం,ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఏవో నరసింహారావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్, శారద, ఐశ్వర్య, తేజ, మణి,రాము పాల్గొన్నారు

# గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి



**తల్లాడ, నవభూమి, మార్చి 31:** తల్లాడ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు–విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ప1 ఫలితాలలో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి సుస్మితాను శాలువాలతో సన్మానించారు. సుస్మిత చిన్ననాటి నుంచి కష్టపడి చదివి అనేక ఉద్యోగాలు సాధించింది. ఉద్యోగం చేసుకుంటానే గ్రూప్ వన్ పరీక్ష రాసి మరో విజయం సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ నాయకులు సరికొండ కస్తూరి రాజ్ ఉన్నారు

# అనుకోని అతిధికి ఆత్మీయ విందు ఇచ్చిన బొమ్మిశెట్టి

**జూలూరుపాడు,మార్చి 31 (నవభూమి ప్రతినిధి)** ఆదివారం మండల పరిధిలో వివిధ కార్య క్రమాలతో బిజీ బిజీ గా గడిపిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కార్య క్రమాల అనంతరం భోజన వేళకు మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ సమీపాన గల లక్ష్మీనరసింహా హొటల్ కు భోజనం చేయటానికి విచ్చేశారు. పండుగ పూట అనుకోని అతిధి గా సాక్ష్యాత్తు ఎమ్మెల్యే రాందాస్ హాజరు కావటంతో హొటల్ సిబ్బంది సంబరం తో తన్మయత్వంలో వుండి పోయారు.భోజన పదార్థాలు సపర్యలలో లోటు లేకుండా హొటల్ యజమాని దగ్గరుండి వడ్డించారు. భోజనం చాలా బాగుందని హొటల్ నిర్వాహకులు బొమ్మిశెట్టి నరసింహారావు, సుమలత దంపతులు,కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు ఉన్నారు



# మత సామరస్యాన్ని ఆధ్యాత్మికతను చాటే పవిత్ర పండుగ రంజాన్

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ చైర్మన్ కొత్వాల
- పాల్వంచ ఈద్గా వద్ద ముస్లింలకు రంజాన్ ముబారక్ తెలిపిన కొత్వాల




**పాల్వంచ మార్చి 31 నవభూమి ప్రతినిధి:** మత సామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటి చెప్పే పవిత్రమైన పండుగ రంజాన్ అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీ వద్ద గల ఈద్గాలో ప్రార్ధనలు జరిగాయి. అనంతరం ఈద్గా ఎదుట కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులను కలుసుకొని రంజాన్, ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కులమతలకతీతంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగ ను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారన్నారు. రంజాన్ పండుగ అందరిలో స్నేహభావాన్నీ పెంపోందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్ డిఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఎసవీఆర్కే ఆచార్యులు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, దారా చిరంజీవి, బాషా, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, షఫి, సందు ప్రభాకర్ పాల్గొన్నారు

# చత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు నాయకురాలి మృతి




**చర్ల మార్చి 31 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ చత్తీస్ గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకురాలు మరణించారు. ఎన్ కౌంటర్ మృతురాలి గుర్తింపు ఎస్పీ గౌరవ్ రాయ్ వెల్లడించారు. దంతేవాడ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో మృతిచెందిన మహిళా మావోయిస్టు గుర్తింపు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు. చైతుది వరంగల్ జిల్లా కడవెండి గ్రామం ఆమె 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారు. మృతురాలి స్వస్థలం వరంగల్ జిల్లా కడవెండి నివాసి. ఛత్తీస్ ఘడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తింపు. ఎల్.ఎల్.బి చదివిన తిరుపతి లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ, అటు మహిళా సంఘం లో పనిచేస్తూ అప్పటి, ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అలిపిరి దాడి అనంతరం రేణుక అలియాస్ చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లినట్టు తలనంతరం ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డిని వివాహం చేసుకుందని, ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి ఎన్కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరీనీగా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ నంబర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. 35 ఏళ్ల క్రితం పార్టీలో వెల్లిన రేణుక తండ్రి సోమయ్య ఉపాధ్యాయుడిగా పనిచేసే పదవి విరమణ చేశారు తనకు ఇద్దరు సోదరులు ఉన్నారు. ఒక సోదరుడు గుమ్మడి వెల్లి రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్ గా కొనసాగుతున్నట్టు సమాచారం. మరొక సోదరుడు గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్, పూసండి ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో బి బి సి(తెలుగు) లో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమాచారం. గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పనిచేసే అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయినట్లు తెలిసిందికడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామం విప్లవాల ఖల్లా గా పేరుంది. రేణుక మరణంతో కడవెండి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కడవండి గ్రామం నుంచి రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాదులోని నాగారంలో ఉంటున్నట్టు సమాచారం తన మృతదేహాన్ని తీసుకురావడానికి వాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి చతిస్గడ్ వెళ్తున్నట్టు తెలిసింది. వీళ్ళ కుటుంబం ఆదర్శ బావాలు గల కుటుంబంగా పేరుంది. మీరు మేనమామ సైతం రవి అజ్ఞాతంలో ఉన్నట్టు తెలుస్తుంది.

# ఘనంగా రంజాన్ వేడుకలు




**బూర్గంపాడు ఏప్రిల్ 1 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రాచీన కొమ్మూరు ఈద్గా నందు ముస్లిం సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్–ల్–ఫితర్ నమాజును ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ రంజాన్ నెలలో ఖురాన్ గ్రంథం ఆవిష్కరించిందని, ఈనెల 1000 నెలల్లో చేసుకున్న పుణ్యాలతో సమానమని, అతి పవిత్రమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులందరూ అత్యంత కఠోరమైన ఉపవాస దీక్ష చేసి తమ పాపాల నుండి విముక్తి కొరకు ఆ అల్లాను ప్రార్థిస్తారని అన్నారు. అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అందులో భాగంగా నమాజు, రోజా,ఫిత్రా, జకాత్, మరియు వీరి వీరి గా దానధర్మాలు చేయాలని, పరమత సహనాన్ని పెంపొందించాలని, ఎదుటివారితో సోదర భావంతో మెలగాలని, వారిపై జాలి, కరుణ, దయ, చూపించాలని సూచించారు. అనంతరం ముస్లిం సోదరులందరూ ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈసారి ఈద్ నమాజ్ ను ముస్లిం సోదరులు కేంద్ర కేంద్ర ప్రభుత్వం వత్తు బోర్డు విషయంలో ప్రవేశపెట్టనున్న బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ ఈద్ నమాజ్ లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జామా మసీద్ కమిటీ సభ్యులు మత గురువు, మత పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా దేవి వసంత నవరాత్రులు









**పాల్వంచటౌన్ ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం కేశ్వాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి )లో ఆదివారం ఉదయం 9:00 గంటలకు మంగళ వాయిద్యాలతో దేవాలయం చుట్టూ మామిడి తోరణాలు, శ్రీఅమ్మవారి వసంత నవరాత్రోత్సవాలను కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు ప్రారంభించారు. ముందుగా దేవస్థాన సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాలతో, వేదమంత్రాలతో దేవస్థాన అర్చకులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి పూర్ణకుంభంతో స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో దేవాలయం చుట్టూ ప్రదక్షణ చేసిన అనంతరం దేవాలయంలో ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు చే కలశ స్థాపన పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యహవాచనం, పంచగవ్య ప్రాసన, రు త్వికరణ, దీక్షా వస్త్రధారణ, అఖండ దీపారాధన, వంట పారాధనలు, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, హెూమములు, అర్చకులచే నిర్వహించారు. శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రుత్వికులకు, అర్చకులకు దీక్ష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వెంట రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, ఎస్ కె సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. తదుపరి మధ్యాహ్నం నుండి అమ్మవారికి లక్ష కుసుమాల ( మల్లెపూల)తో లక్ష కుసుమార్చన వైభవంగా నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా దేవస్థాన ఆవరణ వేదికపై సాయంత్రం పంచాంగ శ్రవణం, రాత్రి 7:00 నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను నిర్వహించినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి తెలిపారు. పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు జడ్జి కె. సాయి శ్రీ శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు జడ్జి కె. సాయి శ్రీ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి, అర్చకులు దేవస్థాన సాంప్రదాయ బద్ధంగా ఆహ్వానించి, అనంతరం పూజలు నిర్వహించారు. వారికి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనాల తో అమ్మవారి శేష వస్త్ర ప్రసాదంను అందజేశారు

## పాల్వంచ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేనికి ఘన సన్మానం





**పాల్వంచ మార్చి 31 నవభూమి ప్రతినిధి:** జర్నలిస్టు లు ఎదుర్కొంటున్న సమస్యల పై అసెంబ్లీలో ప్రస్తావించినందుకు గాను కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు ను అభినందిస్తూ పాల్వంచ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. బొకే, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకోని పెద్దమ్మతల్లి దేవాలయంలో పూజల అనంతరం స్థానిక లారీ అసోసియేషన్ హాల్లో పాల్వంచ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇప్పించడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అబ్బురామ్, ప్రధాన కార్యదర్శి లెనిన్, ఉపాధ్యక్షులు జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీను, కోశాధికారి వీరభద్రం, సీనియర్ పాత్రికేయులు జైనుల్లాబుద్దీన్, వేముల కొండలరావు, రాళ్ల బండి కృష్ణమూర్తి, ఎడ్లపల్లి శ్రీనివాసరావు, సంజీవ్ కుమార్, రవీందర్, నాగేశ్వరరావు, వనమా శ్రీను, పోటు పుల్లారావు, వెంకటనారాయణ, నజీర్, వెంగళరావు, రమేష్, మస్నా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సాగర కాలువ నుండి గార్ల ఒడ్డు చెరువుకు నీటి విడుదల లిఫ్ట్ ఏర్పాటుకు చర్యలు
- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**ఏన్కూరు, నవభూమి, మార్చి 31:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం మొత్తం అప్పుల పాలు అయిందన్నారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. ఏనుకూరులోని సాగర ప్రధాన కాలువ నుండి గార్ల ఒడ్డు చెరువుకు నీటి విడుదల చేయాలని సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు కోరినందుకు సోమవారం ఎమ్మెల్యే సాగరకాల వద్దకు వచ్చి పొలాలను పరిశీలించారు. సాగర కాలువ నుండి లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేస్తే ఎంత ఖర్చు అవుతుంది, దాని ఆయకట్టు కింద ఎంత సాగు భూమి ఉంది, అనే సమాచారాన్ని సేకరించారు. లిఫ్ట్ ద్వారా చెరువుకు నీటిని విడుదల చేస్తే సుమారు 200 ఎకరాలు ఆయకట్టు సాగులోకి వస్తుందని రైతులు తెలిపారు. దీంతో వెంటనే ఇరిగేషన్ ఈ ఈ కి ఫోన్ చేసి మాట్లాడి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి లిఫ్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ భూక్య లాలు నాయక్,మేడ ధర్మారావు, తాళ్లూరి నవీన్,దళపతి భువనేశ్వర్ రాజు,మాలోతు నరసింహారావు,బాబూలాల్ నాయక్,పంతగాని నరేష్ కట్ట సత్యనారాయణ,ఈ ఊరి సైదులు, సేవ్య నాయక్,పులబాల నరసింహారావు పాల్గొన్నారు

# క్రైస్తవ సమాజానికి రక్షణ కల్పించండి

- ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఎనోష్ కుమార్




**కామేపల్లి, నవభూమి,మార్చి 31 :** క్రైస్తవ సమాజం కు రక్షణ కల్పించాలని అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి.ఎనోష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం లో దైవ సేవకుల సదస్సు సోమవారం జరిగింది.ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పి.ఎనోష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స మాజంలో ప్రజలను సత్యమా ర్గము వైపు నడిపించుటకు సత్యాన్ని ప్రకటించే పాస్టర్లకు రక్షణ కల్పించాలని కోరారు. మండల కేంద్రంలో క్రిస్టియన్ భవన్ ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికలు కొరకు స్థలం ఇప్పించాలని, క్రిస్టియన్ మైనా ర్టీ కార్పొరేషన్ లోన్స్ ఇప్పించా లని,నూతన మందిరాల నిర్మా ణం కొరకు నిధులు ఇవ్వాలని, క్రైస్తవులకు బిసిసి సర్టిఫికెట్ ఇవ్వాలని,అర్హత కలిగిన పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మండల ప్రజల కొరకు ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వ హించారు.ప్రజలు సమాధానం, ప్రేమ కలిగి ఉండాలని ప్రత్యేక మైన ప్రార్థనలు జరిపారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ఏఐసిసి మండల కమిటీ ఎన్నిక:** అసోసియేషన్ ఆఫ్ ఇండిపెం డెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసిసి) మండల అధ్యక్షులు గా నీలం విజయ రాజు, ఉపాధ్యక్షులుగా వా%శీ%కుడోత్ జాన్స న్, ప్రధాన కార్యదర్శిగా యన్న మల శ్యాంసుందర్, కోశాధికారి గా సరిల్లా ఆనంద్ కుమార్, స హాయ కార్యదర్శిగా వీసం నెహె మ్యా (రాములు),ఆర్గనైజింగ్ సెక్రెటరీ వట్టం సాల్మన్, కార్య వర్గ సభ్యులుగా ఎస్.సుదర్శ న్, ఎస్.మహేష్,గౌరవ సలహా దారులుగా కొత్తగట్టు ఎలీషా, శంకర్ నాయక్ లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షుడు రెవ నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, నియోజకవర్గ కన్వీనర్ కెనడీ రాజ్, నాయకులు తెళ్లురి సంజీవరావు,మోదుగు ఓనేసిం, కట్టా మహేష్, గరడే పల్లి జాన్,రాయల తిమోతి, పలువురు సేవకులు పాల్గొన్నా రు.

## కామేపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు**

**ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు, ప్రత్యేక వంటకమైన సేమియా బంధు మిత్రులకు పంపిణీ**



**కామేపల్లి, నవభూమి :** కామేపల్లి మండలంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నెలవంక దర్శనంతో 30రోజుల ఉపవాసాలు పూర్తి చేసుకున్న సోదరులు షవ్వాల్ నెలవంక దర్శనంతో ఆనందోత్సాహంతో పండుగను జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకుని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఒకరికి మరొక రు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ప్రత్యేక వంట కమైన సేమియా వంటకాన్ని బంధుమిత్రులకు పంపిణీ చేశారు.మండల పరిధిలోని కామేపల్లి, ఊటుకూరు,ము చ్చర్ల, జాస్తిపల్లి, గోవింద్రాల, పండితాపురం, మద్దులపల్లి, పాతలింగాల, కొత్తలింగాల, పొన్నెకల్లు, కెప్టెన్ బంజర, తాళ్ళగూడెం, గోవింద్రాల బంజర, పింజరమడుగు, నెమలిపురి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద నమాజ్ను ఆచరించారు.ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో ముస్లిం సోదరు లు షేర్ ఇబ్రహీం, షేక్ సలీం, తాజుద్దీన్, ఎస్డి రహీమ్, ఖలీల్,సంషుద్దీన్, భాష, పెంటు సాహెబ్, షేక్ ఖజా, మున్నీర్, బడేమియా, రహీమ్, జావీద్, నాగుల్ మీరా,ఖాసీం, ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 31:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు జమలా పురం గ్రామానికి చెందిన వీరమాచినేని రామచంద్రరావు జ్ఞాపకార్థం కుమారులు బాబ్జి,వెంకటకృష్ణ,కుమార్తె వత్సలాదేవి, విజయవాడకు చెందిన కొత్తపల్లి శ్రీ సాయి కార్తీక్ యశస్విని దంపతులు,తేళ్ల దేవర పల్లి గ్రామానికి చెందిన రాయల ధనివన్ నీలిమ దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానంనిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి వ్యవస్థాపకులు తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతులు,అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షులు ఈశ్వర చంద్ర విద్యాసాగర్,ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,గొల్ల పూడి వెంకటేశ్వరరావు,సుఖవాసి రమేష్, చొప్పవరపు శ్రీనివాసరావు,కాకుమాను లీలాకృష్ణ,సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# కీళ్ల మార్పిడి ఆపరేషన్లు

- సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్
- నర్సింగ్ కళాశాల భవనం ప్రారంభం
- త్వరలో సిటి స్కాన్, ఎంఆర్ఐ సేవలు
- రిఫర్ చేయకుండా మెరుగైన వైద్యం అందించాలి
- సింగరేణి అన్ని ఆసుపత్రులు ఆధునికరించాం









**కొత్తగూడెం మార్చి 31 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాల భవనాన్ని సింగరేణి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ బలరామ్ సోమవారం ప్రారంభించారు. సిఎంఓ సుజాత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బలరామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో లో నూతనంగా రూ.3.46 కోట్ల వ్యయం తో ఆధునికంగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని ప్రారంభించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు.వైద్య రంగం లో నర్సుల పాత్ర చాలా గొప్ప అని పేషెంట్ అడ్మిట్ నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు ఎంతో అంకిత భావముతో సేవ చేస్తారని అలాంటి కోర్సును సింగరేణి నర్సింగ్ కళాశాలలో విజయవంతంగా 1960 నుండి నిర్వహించుకుంటున్నామని మన నర్సింగ్ కళాశాల లో విధ్య పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులు మొత్తం 825 మందిలో 500 మంది సింగరేణి సంస్థలో, 200 మంది ప్రభుత్వ ఆసుపత్రులలో 153 మంది విదేశాలలో, ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగం పొందారని, 54 మంది ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని, 21 మంది పరీక్షలు వ్రాసి ఫలితాల గురించి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న జిఎన్ఎం నర్సింగ్ కోర్సు తో పాటు బిఎస్సి నర్సింగ్ కోర్సును కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తామని,సింగరేణి ఉద్యోగుల పిల్లలతో పాటు ఇతర ఏరియాల పిల్లలకు కూడా నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించటమే లక్ష్యం అన్నారు. సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమంలో ముందు వరుసలో ఉంటుంది అని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునికరించుకున్నామని, సంస్థలో పనిచేసే డాక్టర్లు, నర్సులు, ఉద్యోగులు మరింత ద్రుడనిశ్చయం తో పని చేయాలని తద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా మన దగ్గరే రోగ నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం అండిచగలమని తెలిపారు.త్వరలో ప్రధాన ఆసుపత్రిలో సిటి, ఎంఆర్ఐ స్కాన్ ప్రారంభించుకోబోతున్నామని, మన ఆసుపత్రులలోనే కీళ్ల మార్పిడి ఆపరేషన్లను కూడా విజయవంతంగా నిర్వహించుకున్నామని తెలిపారు. సింగరేణి లో ప్రధాన ఆస్పత్రి ఒక కీర్తి కిరీటం అని,ఆ కీర్తిని ఇనుమడింపజేసేందుకు సేవలను మెరుగు పర్చడానికి సంస్థ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, కే.వెంకటేశ్వర్లు, ఎల్.వి.సూర్యనారాయణ, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి,ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి,జిఎంలు కవితానాయుడు, టి.సూర్యనారాయణ, ఎన్.దామోదర రావు, సిహెచ్.శ్రీనివాస్, సిహెచ్. లక్ష్మీనారాయణ, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజీఎం పి.రాజీవ్ కుమార్, డివై.సిఎంఓ జి.సునీల, డిజిఎం పి.రాజశేఖర్, డాక్టర్ మాలతి, నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి, నర్సింగ్ కాలేజీ సిబ్బంది రేణుక తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మ్యూజియంలో సందర్శకుల కోసం అన్ని ఏర్పాట్లు

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం మార్చి 31 నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం ఏర్పాట్లను ప్రముఖులు సందర్శించే అవకాశం ఉన్నందున తప్పకుండా గిరిజన మ్యూజియాన్ని తిలకించడానికి వచ్చే సూచనలు ఉన్నందున ట్రైబల్ మ్యూజియము ప్రముఖులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించారు. మ్యూజియంలో సందర్శకుల కొరకు ఏర్పాట్లు చేసిన వివిధ కళాఖండాలను, పెయింటింగ్ చిత్రాలను మరియు చివరి దశలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు గిరిజన వంటకాల కోసం నిర్మాణం చేపడుతున్న స్టాల్స్ ఈరోజు సాయంత్రం వరకు పూర్తిస్థాయిలో నిర్మాణం కంప్లీట్ అయిపోయి విద్యుత్ కనెక్షన్ కూడా పూర్తి కావాలని, పాతకాలపు ఇండ్లలో సందర్శకులు కూర్చోవడానికి అనుకూలంగా టేబుల్స్, కుర్చీలు ఏర్పాట్లు చేయాలని, గిరిజన తెగలకు సంబంధించిన సాంప్రదాయ దుస్తులు అందుబాటులో ఉంచాలని, మ్యూజియం లోపలికి ప్రవేశించగానే పర్యాటకులకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఆర్ఓ ప్లాంట్ మరియు రిసెప్షన్ కౌంటర్ ఏర్పాట్లు చేయాలని, క్రీడల కోసం ఏర్పాటు చేస్తున్న బీచ్ వాలీబాల్ మరియు మ్యూజియం చుట్టూ పూర్తి స్థాయిలో భూమిని రేపు సాయంత్రం వరకు శుభ్రం చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, టీఏ శ్రీనివాస్, ఏ ఈ రవి, జిపిఈఓ శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు

# సీతారాముల దేవాలయం నిర్మించి జీవితం సార్థకత చేసుకుందాం

## దేవాలయం నిర్మాణానికి అందరూ సహకరించాలి

## మహోన్నతమైన సీతారాముల జీవిత చరిత్ర భావితరాలకు ఆదర్శం

## దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మడికంటి భూషయ్య

**తిరుమలాయపాలెం మార్చి 31 నవభూమి-** మహోన్నతమైన చరిత్ర కలిగిన సీతారాముల దేవాలయాన్ని నిర్మించి జీవితాన్ని సార్థకృతం చేసుకుంటానని పిండిప్రోలు గ్రామానికి చెందిన రామ భక్తుడు మడికంటి భూషయ్య అన్నారు. మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ సమీపంలోని తిరుపతమ్మ తల్లి దేవాలయం వద్ద ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంబడి రాముల వారి పాదాల వద్ద సీతారాముల దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 2న దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మాణం ప్రారంభించగా మార్చి 31న పిండిప్రోలు గ్రామానికి చెందిన పరికిపల్లి రామకృష్ణ దాత సహకారంతో సుమారు 30 వేల రూపాయల ఖరీదు చేసే రాతి ద్వారం దర్వాజా ఏర్పాటు వేద పండితులు గుంటోజు ప్రకాశ చారి ప్రత్యేక పూజలు మధ్య దర్వాజా ఎత్తినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మడికంటి భూషయ్య మాట్లాడుతూ సీతారాముల దేవాలయాన్ని నిర్మించి చుట్టుపక్కల ప్రాంతాల గ్రామాల ప్రజలకు నిత్యం ప్రజలకు అర్చకులు అందుబాటులో ఉండి సీతారాముల్ని దర్శించుకొని పునీతులు అవుతారని దేవాలయ నిర్మాణంతో నా జీవితం సార్థకతమవుతుందని రాములవారికి సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు నాకు కల్పించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. పిండిప్రోలు గ్రామ ప్రజలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు దేవాలయ నిర్మాణానికి సహకరించాలని కొత్తగా వివాహం చేసుకునే జంటలకు రాములవారి దీవెనలు కలుగుతాయని సీతారాముల దీవెనలు ఉంటే ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిరిసంపదలు కలుగుతాయని గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరు పూర్తి అయ్యేవరకు కంకణ బదులై సహకరించాలని ఆయన కోరారు. సీతారాముల దేవాలయ నిర్మాణ రాతి దర్వాజను అందించిన పరికపల్లి రామకృష్ణ కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పిండిప్రోలు గ్రామానికి చెందిన గౌతమి విద్యాసంస్థల చైర్మన్ కంపాటి బాబురావు ప్రమీల దంపతులు ధ్వజస్తంభ ఏర్పాటుకు సొంత ఖర్చులతో సహకరిస్తానని తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించే కమిటీ సభ్యులు పిండిప్రోలు గ్రామానికి చెందిన చామకూరి రమేష్, మడి కంటి శంకర్ మీగడ హరీష్, పూజల సహదేవ్, రామనబోయిన రవి, చామకూరి అంజయ్య, గోకినపల్లి వెంకన్న, బండి వెంకన్న, మీగడ సురేష్, పరికపల్లి సురేష్, పగిడిపల్లి సునీల్(జెసిబి)మీగడ హరీష్, మీగడ కార్తీక్, సహకరించారు







# ఖురాన్ మార్గం మానవ జీవితానికి ఆదర్శం

■ ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు





**తిరుమలాయపాలెం మార్చి 31 నవభూమి-** ముస్లిం సోదరులు సుమారు నెలరోజులపాటు ఉపవాస దినాలు ఆచరించి వారి ఆచారం ప్రకారం నెలవంక కనిపించిన రోజున రంజాన్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు ఉదయాన్నే ఈద్గా దగ్గర ప్రార్థన నిర్వహించిన అనంతరం రంజాన్ పండుగను బంధుమిత్రులతో జరుపుకున్నారు మండల పరిధిలోని జింకలగూడెం కొక్కిరేణి పిండిప్రోలు తిరుమలాయపాలెం సుబ్లేడు హైదర్ సాయి పేట పాతర్లపాడు బీరోలు దమ్మాయిగూడెం పైనంపల్లి సోలిపురం కాకరవాయి పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఘనంగా పవిత్ర రంజాన్ పండుగను జరుపుకున్నారు. జింకలగూడెంలోని ఈద్గా దగ్గర ముస్లిం మతపెద్ద మొయిల్ సాబ్ మౌలానా పవిత్ర కురాన్ ను బోధించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ చెప్పుకొని సంతోష్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు డీలర్ సయ్యద్ మదర్ సాహెబ్, గ్రేటర్ హైదరాబాద్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఎండి సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ రంజాన్ పండగ ముస్లిం ప్రజలకు ఎంతో పవిత్రమైన పండుగని ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటామని కుటుంబమంతా ప్రజలంతా క్షేమంగా ఉండాలని కురాన్



బోధించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకుంటారని ఆయన తెలిపారు. ఖురాన్ తత్వం సాటి మనిషికి సహాయం ఆపదలో ఉన్న వ్యక్తికి తోడ్పాటు ఏ ఒక్క ప్రాణికి హాని చేయకుండా జీవితాన్ని ఖురాన్ మార్గం ఆచరించడం ప్రతి ఒక్కరు అలమరుచుకోవాలని ముస్లిం ప్రజలతోపాటు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఎండి సయ్యద్ ఇమామ్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ షేక్ ఇబ్రహీం, సిపిఎం నాయకులు షేక్ ఇమామ్, షేక్ మోహిన్, సయ్యద్ మల్సూర్, ఎండి సైదా, సయ్యద్ కరీం, షేక్ కరీం, షేక్ నజీర్, యాసిన్ మౌలానా, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

■ ముస్లిం సోదరుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టిబడి ఉంది

■ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**మణుగూరు మార్చి 31 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం మణుగూరు సీఎస్పీ కాటా సింగరేణి స్టోర్స్ వద్ద గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులతో అలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈద్గాకు ప్రహరీ గోడ, గేటుకు నిధులు మంజూరు అయ్యాయన్నారు. అదేవిధంగా 2014లో ఇచ్చిన హామీ ప్రకారం మండల పరిధిలోని ఉడతాన్ గుంపులో షాది ఖానాకు అతి త్వరలో భూమి పూజ చేయనున్నామన్నారు. నిరుపేద ముస్లింలు తనను సంప్రదించాలని మొదటి లిస్టులోనే నిరుపేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులపాటు ముస్లింలు ఉపవాస దీక్షలు చేయడం ప్రత్యేకతను చాటుతుందన్నారు. రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని పాయం కోరారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనలో జామే మస్జీద్ సదర్ కమిటీ మొయినుద్దీన్, ఇస్మాయిల్, జావిద్ పాషా, ఖాసిం, ముస్తఫా, నూరుద్దీన్ సిరాజ్, సయ్యద్ రఫీ, ముజాహిద్, అబ్దుల్లా, రహీం పాషా, అల్లాబక్ష, ముదాసీర్ మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, పాల్గొన్నారు



## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా శాంతి ర్యాలీ




**జూలూరుపాడు,మార్చి 30 (నవభూమి ప్రతినిధి)** ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని రాజమహేంద్రవరం సమీపాన అనుమానాస్పద స్థితిలో మరణించిన క్రైస్తవ బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరనిలోటని మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ విచారం వ్యక్తం చేసింది.ఆదివారం మండల కేంద్రంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఫెలోషిప్ అధ్యక్షులు కబీర్ దాస్ మాట్లాడుతూ మరణించిన క్రైస్తవ బోధకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి,భారత క్రైస్తవుల గొంతుక అని అన్నారు.క్రైస్తవ సమాజం ఒక మంచి నాయకుని కోల్పోయిందని ఆయన మృతి క్రైస్తవ లోకాన్ని కలచి వేసిందని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రవీణ్ మరణం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి కనుక సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను బయటికి తీయాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడవలసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పై ఉందని అన్నారు.మత సామరస్యం కాపాడటం కోసం అన్ని మతాలను సమానంగా గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ కమిటీ కార్యదర్శి శుభాకర్ మండల క్రైస్తవ బోధకులు మహేష్ విక్టర్,బిచ్చు నాయక్,ఎలీషా, నతానియేల్ రాజ్,నిరీక్షణ కుమార్,ఎబినేజర్, పాల్సన్ విశ్వాసరావు,ఇస్సాక్,శ్రీకాంత్,కిరణ్,పౌల్, మహేష్,సత్యవర్ధన్,జాన్ ఆయా సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ


### ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేసిన సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్



**ఖమ్మం, నవభూమి మార్చి 30:** ముస్లింలకు పవిత్రమైన పండుగ రంజాన్ పండుగ సందర్భంగా సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ అనిత దంపతులు ఆదివారం ఖమ్మం నగరంలోని పలు ముస్లిం కుటుంబాల ఇంటి వద్దకే స్వయంగా బాణాల లక్ష్మణ్ అనిత దంపతులు వెళ్ళి రంజాన్ తోఫా కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులపాటు కటోర ఉపవాస దీక్ష చేసి నెలవంక చూసిన మరునాడు పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవడం అనవాయితీ అని ఖమ్మం నగరంలో హిందూ ముస్లిం అనే బేదం లేకుండా పెద్ద ఎత్తున జరుపుకునే ఈ పండుగకు తన వంతుగా ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేయడం జరిగిందని అన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం కుటుంబాలకు తోఫా పంపిణీ చేయడం ఆనవాయితీగా పెట్టుకున్నానని ఈ సంవత్సరం కూడా తనకు తోచినంత సహాయం చేయాలని ఉద్దేశంతో ఈ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, కురుమ సంఘం పెద్దలు కాటన్ కొమరయ్య జట్ట కిష్టయ్య, మరాటి యాదయ్య, కాటం యాదయ్య,శాలివాహన సంఘం నగర అధ్యక్షులు శనిగరం ఉపేందర్, ఊటుకూరి ఆంజనేయులు, సెల్వం బాబు, 46 డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, షేక్ మస్తాన్,ఎమ్మే రామకృష్ణ, దండా శివ, రామకృష్ణ, మల్యాల హరికృష్ణ , శ్రీనాథ్, నాయుడు, రవీందర్, మలగ శ్రీకాంత్, మేకల అశోక్, కొండేశివ, హిమాంబాషా, నజీర్, జానీ, నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

## హీరో రోషన్‌కు అభినందనలు తెలిపిన

# టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్



**భద్రాచలం ఏప్రిల్ 1 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం నివాసి రషీద్ తనయుడు హీరో రోషన్ చలనచిత్ర రంగంలో వడివడిగా అడుగులేస్తూ అనేక చిత్రాల్లో నటించి , తాజాగా హీరో నాని నిర్మించిన కోర్టు సినిమా ద్వారా హీరోగా అరంగ్రేటం చేసి అతి చిన్న బడ్జెట్ చిత్రాన్ని హిట్గా మార్చి అందరి మన్ననలను- అభినందనలు అందుకుంటున్న భద్రాచలం కు చెందిన రోషన్ కి హైదరాబాద్ లోని తన ఆఫీసుకి ఆహ్వానించి చిరు సత్కారం, అభినందనలు తెలియజేసిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్.భద్రాచలం ప్రముఖుల ప్రోత్సాహం. రోషన్ ఎదుగుదలకి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు భద్రాచలం ప్రముఖుల అండదండలు మెండుగా ఉన్నాయని తెలుస్తుంది. ఇందుకు కారణం భద్రాచలం పట్టణ ప్రముఖ కాంట్రాక్టర్ హలీంఖాన్ వద్ద రోషన్ తండ్రి రషీద్ ఒక సాధారణ గుమస్తాగా పనిచేస్తూ తన కుమారుడి టాలెంట్ ని అతి చిన్న వయసులోనే గుర్తించి, భద్రాచలం లోని రాజేష్ తమ్మళ్ల డ్యాన్స్ మాస్టర్ వద్ద 4 సంవత్సరాల వయస్సు నుండే డాన్స్ లో మెలుకవలు నేర్పించారు. రోషన్ ని ఉన్నత స్టేజ్ లో చూడాలనే ఆశయంతో రషీద్ ఎంతో కష్టపడ్డాడు. అందుకోసం అనేక రకాలుగా హలీం ఖాన్ దోహదపడ్డాడు అని స్థానికులు తెలుపుతున్నారు.

**బుడగం శ్రీనివాస్ ప్రత్యేక సత్కారం:**



భద్రాచలం నివాసి రోషన్ హీరోగా తెరకెక్కిన కోర్టు సినిమా పెద్ద హిట్ సాధించడంతో బుడగం శ్రీనివాస్ హీరో ని తన తండ్రిని హైదరాబాదులో ఉన్న తన ఆఫీసుకి ఆహ్వానించి భద్రాచలం వాసులు ఇటువంటి సక్సెస్ సాధించటం గర్వకారణం అని అన్నారు. అందుకు ప్రోత్సాహంగా కేక్ కట్ చేసి చిరు సత్కారం చేసి హీరో రోషన్ ని తండ్రి రషీద్ ని బుడగం శ్రీనివాస్ శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. బుడగం శ్రీనివాస్ గతంలోనే తనకు కళారంగ%శీ% పట్ల ఉన్న మక్కుతో కళాకారులను ప్రోత్సహించాలని తత్వంతో ప్రస్తుతం టీవీ మరియు చలనచిత్ర రంగంలో టాప్ పొజిషన్లో యాంకర్ గా ఉన్న సుమాని, క్యారెక్టర్ ఆర్టిస్టు హాస్యనటుడు శ్రీనివాసరెడ్డి ని ప్రొడ్యూసర్ గా సంకెళ్లు అనే టీవీ సీరియల్ ద్వారా ఇంట్రడ్యూస్ చేసిన వ్యక్తిగా అందరికీ సుపరిచితుడే తెలిపారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే







**జూలూరుపాడు,మార్చి 31 (నవభూమి ప్రతినిధి)** తనను శాసన సభ్యునిగా ఎన్నుకొన్న ప్రజల సంక్షేమం,సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి నిజమైన నాయకుడు. నియోజక వర్గమే తన కుటుంబం గా తలచి తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పూట సైతం ప్రజా క్షేత్రంలో గడిపిన సిసలైన ప్రజా నాయకుడు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.ఆదివారం మండల పరిధిలో అనేక మంది బాధితులను పరామర్శించారు.మీకు నేనున్నానంటు భరోసా కల్పించారు.ఇటివల బేతాళపాడు పెద వాగు వంతెన పై నుంచి కూలీలతో ట్రాలీ పల్టీ కొట్టిన ప్రమాదంలో గాయపడి జిల్లా కేంద్ర ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న భాధితులను పరామర్శించారు.అనంతరం ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించారు.వివరాలు అడిగి తెలుసు కున్నారు.బేతాళపాడు లో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి ఓదార్చారు.ఇందిరమ్మ ఇల్లు తో పాటు రాజీవ్ యువ వికాసం పథకంలో ఒక యూనిట్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.అదే గ్రామంలో దివంగత నేత బొడ్డు కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించారు.మండల కేంద్రంలో బి జె పి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు,దిశా దిన పత్రిక పాత్రికేయులు మాదినేని సతీష్ తల్లి హైమావతి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు.వారిని పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకున్నారు.అనంతరం మండల కేంద్రంలో టీం గరుడ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఆయా కార్య క్రమాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్,మాజీ ఎం పి టి సి దుద్దుకూరు మధు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు( వాసు),ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,టీం గరుడ ఫౌండర్ ఎమ్మెల్యే తనయుడు విఘ్నేష్ నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్,మిరియాల కిరణ్ కుమార్,రోకటి సురేష్,ప్రియాంక రాంబాబు,ఆర్ కె నాయుడు,మెంతుల కృష్ట,లచ్చు నాయక్,షఫీ,దినేష్ తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అందరికీ అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం (భట్టి)

**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 30:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వలక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.ఉగాది పండుగను పురస్కరించుకొని మండలం లో పలు గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డిసుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర సింహారావులతో కలిసి పర్యటించారు. మండల పరిధిలోని కాసవరం గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తునమంగళహారతులు ఇచ్చి స్వాగతం పలికారు. గ్రామస్తులతో అందరికీ జీరో బిల్లులు వస్తున్నాయా,రైతు భరోసా డబ్బులు వచ్చాయా,వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడుతున్నాయా, ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుతెన్నులు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామం లోని శివాలయంలో మండల నాయకులు, స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు